ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.12.2024 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై చర్చించడానికి ఉభయ తెలుగు రాష్ట్రాల అధికారులు ఈరోజు విజయవాడలో సమావేశం అవుతున్నారు.
2. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకుని తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.
3. రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా ఈరోజు ఆరోగ్య ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. కొత్తగా ఎంపికైన వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, ఇతర సిబ్బందికి నియమాక పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేస్తారు.
4. తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ , విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వర్లు ఇవాళ సంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారు.

AP TS MEETING

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అంశాలపై ఉభయ తెలుగు రాష్ట్రాల అధికారులు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇవాళ తొలిసారిగా విజయవాడలో సమావేశం అవుతున్నారు. రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కూడిన అధికారుల బృందం మంగళగిరిలోని ఏపీ ఐఐసీ కార్యాలయంలో జరిగే సమావేశంలో.... రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 9, 10 షెడ్యూల్లోని సంస్థల ఆస్తుల పంపకాలు... బ్యాంకుల్లో ఉన్న నిధులు... ఈ ఏడాది జులై 5 న హైదరాబాద్ లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించిన అంశాలపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ కి రావాల్సిన 7, వేల 200 వందల కోట్ల రూపాయల విద్యుత్ బకాయిల్లో ఇటీవల 2 వేల 500 కోట్ల రూపాయలను కేంద్రం విడుదల చేసింది. మిగతా బకాయిలపైనా ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించే అవకాశం ఉంది. ఇవి కాక ... ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అంశాలు.... రెండు తెలుగు రాష్ట్రాల మధ్య 15 ఈఏపీ ( EAP) ప్రాజెక్టుల రుణ పంపకాలు.... వృత్తి పన్ను పంపకం..... ఉమ్మడి సంస్థల ఖర్చులను తిరిగి చెల్లించే అంశంపైనా చర్చ జరుగుతుందని తెలుస్తోంది.

DESK 11-30

REVANTH REDDY AROGYA UTSAVALU

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా వైద్య , ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జరగనున్న ఆరోగ్య ఉత్సవాలకు అన్నీ ఏర్పాట్లూ జరిగాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 16 నర్సింగ్ కళాశాలు, 28 ప్రభుత్వ అనుబంధ హెల్త్ కేర్ కాలేజెస్ , 32 ట్రాన్స్ జెండర్స్ క్లినిక్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మాధ్యాహ్నాం వర్చ్యువల్ గా ప్రారంభించనున్నారు. కొత్తగా ఎంపికైన 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ ల తో పాటు 24 మంది ఆహార భద్రతాధికారులకూ హైదరాబాద్ లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందించనున్నారు. ఆరోగ్య ఉత్సవాలలో భాగంగా రెండు వందలకు పైగా కొత్త అంబులెన్స్ లను ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ జెండా ఊపి ప్రారంభిస్తారు.

----MSL 12-05

KMM TUMMALA MEDICAL COLLEGE

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకుని తమ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ , మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈరోజు ఖమ్మంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేసిన అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ... ఖమ్మంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల భవనాన్ని అన్ని వసతులతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఖమ్మం సమీపంలో స్థలాన్ని సేకరించడం జరిగిందని, అనతి కాలంలోనే నిర్మాణ పనులను పూర్తిచేసే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

PTC, Khammam 12-10

REVANTH REDDY ON OSMANIA HOSPITAL

హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో కొత్తగా నిర్మించబోయే ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న అధికారులతో సమీక్షించారు. ఆసుపత్రికి ప్రధానంగా మెరుగైన రవాణా వ్యవస్థ ఉండాలని , రహదారుల విస్తరణకు వెంటనే సర్వే పనులను ప్రారంభించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రహదారుల విస్తరణకు అన్ని శాఖలతో సమన్వయం కోసం పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ని నోడల్ అధికారిగా నియమించారు. ఆసుపత్రికి అవసరమైన తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు.

PTC HYD 11-55

MULUGU SI SUICIDE

ములుగు జిల్లా వాజేడు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్ పెక్టర్ రుద్రారపు హరీష్ ఈ ఉదయం ఆత్మహత్య చేసుకున్నారు. ఏటూరు నాగారం మండల పరిధి ముళ్లకట్ట సమీపంలోని ఒక రిసార్ట్స్ లో తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

PTC M LG 12-00

**పొంగులేటి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో 8 కోట్ల 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న రహదారి పనులకు

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య , జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హాజరు అయ్యారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**మర్రి చెన్నారెడ్డి వర్ధంతి:**

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు ప్రజలు, నాయకులు, అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. హైదరాబాద్ లోని చెన్నారెడ్డి మెమోరియల్ రాక్ గార్డెన్ వద్ద ఈరోజు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ , హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో సహా పలువురు నివాళులర్పించి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఆయనకు నివాళులు అర్పించారు.

---- ఎం.ఎస్ఎల్

BRS HARISH RAO

రైతుబంధు కార్యక్రమం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు సత్య దూరంగా ఉన్నాయని BRS సీనియర్ నాయకులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. హైదరాబాద్ లో తమ పార్టీ కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీష్ రావు వీడియో ప్రదర్శన ద్వారా ఈ విషయాలను వివరించారు. ముఖ్యమంత్రి రెండు నాల్కల పైఖరులను ప్రదర్శిస్తున్నారనీ, కౌలు రైతుకూ రైతుబంధు ఇస్తామని ఎన్నికల ముందు

చెప్పిన రేవంత్ రెడ్డి, తర్వాత అసలు కార్యక్రమాన్నే... గత ఏడాదిగా నిలిపివేశారని ఆక్షేపించారు. గత BRS పాలనలో మొత్తం 82 వేల కోట్ల రూపాయిలను రైతులకు అందించినట్లు హరీష్ రావు పేర్కొన్నారు. మధ్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, మూసీ ప్రాజెక్టు , పార్టీ ఫిరాయింపులు ఇలా అన్నీ విషయాలలో ముఖ్యమంత్రి రెండు విధానాలతో మాట్లాడుతున్నారని హరీష్ రావు విమర్శించరౌ.

----MSL 12-31

ASFBD TIGER ROAMING

గత రెండు రోజుల నుండి ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ప్రాంతంలో సంచరిస్తూ ... గతవారం ఇద్దరు వ్యవసాయ కూలీలపై దాడి చేసిన పెద్ద పులి మహారాష్ట్ర వైపు వెళ్లి తిరిగి ఈరోజు సిర్పూర్ టి మండలం , పెద్దబండ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తోందని జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ ధృవీకరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్ల సహాయంతో పులి జాడ గుర్తించడానికి ప్రయత్నం చేయడంతో పాటు, అటవీశాఖ సిబ్బంది, జంతువు జాడ వెతికే యానిమల్ ట్రాకర్స్ పులి వలన ప్రజలకు హాని జరగకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు.

PTC ASFBD 12-20

SRD BC COMMISSION TOUR

తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ , విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వర్లు ఇవాళ సంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారు. పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు , వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆయన్ను జిల్లా పరిషత్ కార్యాలయంలో కలిసారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు పై ఈ సాయంత్రం వరకు వివిధ కుల సంఘాలు స్వచ్ఛంద

సంస్థల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇందుకోసం జిల్లా .యంత్రాంగం అన్ని ఏర్పాట్లు  చేసింది.

SANGAREDDY. PTC  12-15

WNP CHINNA REDDY

ప్రజల అభిష్టం   మేరకే రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని  రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి     అన్నారు. ఈరోజు ఆయన వనపర్తిలో  టూ కే రన్ ప్రారంభించారు.  ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల్లో భాగంగా...యువజన ,  క్రీడల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు   , యువతి,  యువకులు,  క్రీడాకారులతో ప్రభుత్వ శాఖల అధికారులతో   ఈ రన్ చేపట్టామన్నారు.

PTC WNP  11-35

SRD  SUGAR COMMISSIONER

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే అధికంగానే టన్ను చెరకుకు  3 వేల 800 రూపాయలు  చెల్లించనున్నట్లు చెరకు సహాయ కమిషనర్ కే రాజశేఖర్ తెలిపారు. జహీరాబాద్,  మొగుడంపల్లి, కోహిర్ మండలాల రైతులు మధ్యవర్తులకు విక్రయించకుండా ప్రభుత్వం సూచించిన      చక్కెర కర్మాగారాలలో విక్రయించుకోవచ్చని కమిషనర్  సూచించారు.

SANGAREDDY PTC 11-38

WEATHER REPORT RAINS

రాగల వారం రోజుల్లో   రాష్ట్రంలో తేలిక పాటి నుంచి        ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు       రాష్ట్రంలోని జయశంకర్ భూఫాలపల్లి... ములుగు  ,  భద్రాద్రి కొత్తగూడెం,  ఖమ్మం,  నల్గోండ, సూర్యపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలలో వర్షం కురిసే అవకాశం ఉందని.... ఆయా జిల్లాలకు ఎల్లో ఎలర్ట్  జారీ చేసింది.

PN 11-34

SINGARENI MINES

రాబోయే ఐదేళ్లలో ఏడు కొత్త గనుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేందుకు సింగరేణి బొగ్గు  సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని కేంద్ర బొగ్గు శాఖ      వెల్లడించింది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో గత మూడేళ్లలో బొగ్గు ఉత్పత్తి పెరుగుదల తీరుపై ఈ శాఖ తన    తాజా నివేదికను పార్లమెంటుకు అందజేసింది. దీని ప్రకారం మూడేళ్లుగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెద్దగా పెరగలేదని  ,  గడిచిన మూడేళ్లలో బొగ్గు ఉత్పత్తిలో  7.86 శాతం వృద్ధిని సింగరేణి నమోదు చేసిందని ఆ నివేదికలో పేర్కొన్నారు.

DESK 11-45